

గౌరీశంకర్ పిక్చర్స్

తల్లీ కొడుకులు

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి. చంద్రశేఖర రెడ్డి

నిర్మాతలు: గుమ్మడి వీరయ్య, రామినేని కోటేశ్వరరావు

తారకరామ

KalaMandir

: తారాగణం :

కృష్ణ, కృష్ణంరాజు, చంద్రమోహన్, ధూళిపాళ, అల్లు రామలింగయ్య, ముక్కామల, జగ్గారావు కె. వల్లం నరసింహారావు, రావి కొండలరావు, ఏడిద నాగేశ్వరరావు, ఆనందమోహన్, పి. జె. శర్మ, జగ్గారావు ఎస్. వి., పూసల, బాలకృష్ణ, నల్ల రామ్మూర్తి, కోళ్ళ సత్యం

కాంచన, అంజలి, రమాప్రభ, లీలారాణి, మీనాక్షి, సంధ్యారాణి, విజయ గిరిజ, విజయభాను

: బాలనటులు :

బ్రహ్మానందం, జగన్నాధ్, బేబి సరిత, బేబి సరళ, బేబి సరోజ.

: పంపిణీ దారులు :

ఆంధ్ర : తారకరామ ఫిలిమ్స్

నైజామ్ : శ్రీ తారకరామ ఫిలిమ్స్

సీడెడ్ : నవభారత్ ఫిలిమ్స్

భాస్కర్ పిక్చర్సు :

(తూర్పు గోదావరి) తారకరామద్వారా

: కథా సంగ్రహము :

శాంతమ్మ ఉత్తమయిల్లాలు. ఆమె భర్త రామయ్య పోలీసు ఉద్యోగి. శేఖర్, శంఖర్, లక్ష్మి వారి సంతానం. వారి సన్నిహితుడైన గోవిందయ్యకు గౌరి అనే కూతురు. సంవత్సరాది పండుగనాడు రామయ్యకు సెలవుదొరికిన సంతోషంతో కుటుంబమంతా మద్రాసు బయలుదేరారు. రైలు ప్రమాదంలో రామయ్య చనిపోగా, శాంతమ్మ శేఖర్ బ్రతికి బైటపడ్డా, శంకర్ మూగవాడయ్యాడు. లక్ష్మి వీరినుండి తప్పిపోయింది.

భర్తఆశయం నెరవేర్చాలనే పట్టుదలతో శేఖర్‌ను పోలీసు ఆఫీసర్ చెయ్యాలని కష్టపడిచదివిస్తుంది శాంతమ్మ. తల్లికి చేదోడుగా శంకర్ కష్టపడుతుంటాడు. తనకోసం తల్లీ తమ్ముడు పడేకష్టాల్నిచూసి శేఖర్ ఎంతో బాధ పడతాడు

కాలేజీలో తనతో చదువుతున్న లక్షాధికారి రంగారావు కూతురు లతతో కలహంతో ప్రారంభమైన స్నేహం ప్రణయంగా మారుతుంది. పేదవాడైన శేఖర్‌తో పరిచయంవల్ల తండ్రీ కూతుళ్ళమధ్య విభేదాలు తలెత్తాయి. యూనివర్సిటీ ఫస్టున ప్యాసయిన శేఖర్ పోలీస్ ఆఫీసరుగా సెలక్టు అయ్యాడు. మనసు మార్చుకున్న రంగారావు యోగ్యుడైన శేఖర్‌తో లత వివాహం వైభవంగా జరిపాడు,

ఉద్యోగరీత్యా వేరే టౌనులో కాపురం పెట్టిన లతా శేఖర్ కాపురంలో లత మేనత్త, ఆమెభర్త అప్పారావు రాకతో విద్వేషాలు రగుల్కొంటాయి. ఉద్యోగ రీత్యా సూటిగాపోయే శేఖర్‌వల్ల, మూగవాడైన శంకర్ వల్ల తమ కుతంత్రాలు సాగకపోగా అప్పారావు అవమానాల పాలవుతాడు. దానికి ప్రతిగా లేనిపోని మాటలుచెప్పి లత మనసు పాడుచేస్తాడు. అవమానాలు భరించలేక శాంతమ్మ శంకర్‌తో యిల్లువిడిచి వెళ్ళిపోతుంది. దీనికి కారణం లతగా భావించి చెయిచేసు

కుంటాడు. అప్పారావును, అతని భార్యను యింటినుండి పొమ్మంటాడు. అప్పారావు వాళ్ళతో లతకూడ ప్రయాణమౌతుంది. శేఖర్ వారించినా వినలేదు.

చిన్ననాడు తప్పిపోయిన లక్ష్మి ఏమయింది ?

మూగవాడైన శంకర్ ఏమవుతాడు ?

లత – శేఖర్‌ల కాపురం కుదుటపడుతుందా ?

ఈ వివరాల వెండితెరపై పులకించే హృదయాలతో తిలకించండి.

: పాటలు :

పాట 1

రచన : ఆరుద్ర　　　　పాడినవారు : రమణ

శ్రీ గౌరి శంకరుల కృపవల్లనే
సిరులెన్నో మాయింట విలసిల్లునే　　॥శ్రీగౌరి॥

అలికినవాకిట అమరిన ముగ్గులు
ఆనందశోభల అలరారు నిగ్గులు
గోమాత కరుణించి కురిపించు పాలు
ఇంటిల్లి పాదికి గోము మురిపాలు　　॥శ్రీగౌరి॥

చదువు సంధ్యలుయింట సందాడిచేయ
సహబంతి విందులో సౌఖ్యాలు పెరుగ
ఆలుమగల కనుల అనురాగ మొలక
హాయిగ సాగేను సంసారనౌక　　॥శ్రీగౌరి॥

పాట 2

రచన : సి. నారాయణరెడ్డి　　　　పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రమణ్యం, పి. సుశీల

పల్లవి-అతడు : ఇప్పుడే మంటావు
ఎలా వుందంటావు
కత్తిలాంటమ్మాయీ
మెత్తబడిపోయావు　　॥ఇప్పుడే॥

చరణం-అతడు : పచ్చగా మెరిసె పరువం
పదే పదే చూశాను
కైపురేపె నీ అందం
కళ్ళతో తాగేశాను
నాచేతి చలవతో నీప్రాణం నిలిచింది
నీలేత నవ్వుతో నాప్రాణం పోతుంది　　॥ఇప్పుడే॥

పల్లవి-ఆమె : ఇప్పుడేమంటాను
చిక్కువడి పోయాను
పువ్వులా విరబూసీ
మొగ్గనై పోయాను

చరణం-ఆమె : వెచ్చగా నువు నిమురుతువుంటే
వేయి వీణలు మ్రోగెను
కొంటెగా నువు చూస్తుంటే
కోటి ఊహలు మూగేను
ఈ పులకరింత ఏనాడూ ఎరుగను
యీ మొదటివింత ఏ జన్మకూ మరువను
॥ఇప్పుడే॥

పాట 3

రచన : ఆత్రేయ   పాడినవారు : సుశీల

పల్లవి : నిన్ను మెచ్చాను నీలో
నిజాన్ని మెచ్చాను
నన్నిచ్చుకున్నాను నీలో
సగాన్ని పుచ్చుకున్నాను ॥నిను మెచ్చాను॥

చరణం-1 : చెలిమిగల కళ్ళకన్నా యిల్లు వేరేమున్నది
మమతగల మనసును మించి కోవెలేమున్నది
మగసిరిని మించిన సిరిసంపద మగవారికేముంది
కన్నెపిల్లకు అంతకన్నా కానుకేముంది
॥నిన్ను మెచ్చాను॥

చరణం-2 : కలిమిగల చిన్నదేమో వలచి తానొచ్చింది
నిలవునా తనకున్నదంతా దోచుకోమన్నది
నీ వెచ్చ వెచ్చని కౌగిలింతలో దాచుకోమంది
పడుచువానికి యింతకన్నా కట్నమేముంది
॥నిన్ను మెచ్చాను॥

పాట 4

రచన : దాశరథి పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రమణ్యం

సాకీ : చిలకలాంటి చినదానికి అలక అందము
ఆ అలక తీరిపోగానే అదే బంధము

పల్లవి : జోలపాట పాడనా ? ఓ పసిదానా !
వుయ్యాల వూపనా నా చినదానా-ఓచినదానా

చరణం-1 : కోరి యెత్తుకుని
గుండెకు హత్తుకుని
అలకతీరి పోయేలా
ఆడించనా ! నిన్ను లాలించనా !
ఓ పసిదానా ! నా చినదానా ॥జోలపాట॥

చరణం-2 : పుట్టిన యీరోజు
పంతాలు మానుకుని
నీలోని అనురాగం పెంచుకో
చల్లనైన యీరేయి
పోనీయకే ! వృధాకానీయకే
ఓ పసిదానా ! నా చినదానా !
॥జోలపాట॥

చరణం-3 : చేసిన నేరానికి
చెంపలు వేసుకుని
వెచ్చని కౌగిలిలో
వచ్చివాలిపోనా
నీ వలపు దోచుకోనా
ఓ చినదానా ! ఓ పిల్లదానా
॥జోలపాట॥

పాట 5

రచన : దాశరథి పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రమణ్యం

కలలెన్నో కన్నావమ్మా
కన్నీరే మిగిలిందమ్మా

విధిరాసిన రాతలకూ
తిరుగెన్నడు లేదమ్మా
నెత్తురు చెమటగ చిందావమ్మా
నీ పాపలను పెంచావమ్మా
పెద్దకొడుకుపై నీ ఆశంతా
పేకమేడలా కూలిందమ్మా ॥కలలెన్నో॥

యెల్ల సుఖాలు నీ కందించి
తల్లి తమ్ముడు వెళ్ళిపోయారు
నిన్నువలచిన నీ యిల్లాలే
నిందలు నీపై మోపింది ॥కలలెన్నో॥

అన్నా చెల్లెల అనురాగం
అయినవారికే అనుమానం
చీడపురుగులా చేసిన పనికి
గూడే చెదిరిపోయిందమ్మా ॥కలలెన్నో॥

పాట 6

రచన : అప్పలాచార్య   పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి

వెయ్ వెయ్ వెయ్ ఇంకా కొంచం వెయ్
పొయ్ పొయ్ పొయ్ సోడా కొంచం పొయ్
॥వెయ్॥

మైకంలో సుఖమేదో తెలియుచున్నదీ
ఇపుడిపుడే గమ్మత్తుగ ఎక్కుతున్నదీ
ఎక్కిడిగే మందంటే నాకు ఇష్టము
మరి కొంచెం ఇమ్మంటే నీకు కష్టమూ ॥వెయ్॥
నరం నరం ఒకే వరం కోరుతున్నదీ
నిరంతరం ఇదే సుఖం అడుగుతున్నదీ
కుతితీరా మితిమీరా వేసుకుందాంరా
ఈరోజా మన మోజు తీర్చుకుందాంరా

: సాంకేతిక నిపుణులు :

మాటలు : పినిశెట్టి శ్రీరామమూర్తి

పాటలు : ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, దాశరథి, ఆరుద్ర, అప్పలాచార్యులు

సంగీతం : జి. కె. వెంకటేష్

నేపద్య గాయకులు : ఎస్. పి. బాలసుబ్రమణ్యం, సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి, రమణ

ఛాయ : మెహ్లీ యిరాని

కళ : సోమనాథ్

కూర్పు : ఎస్. పి. ఎస్. వీరప్ప

నృత్యములు : చిన్ని అండ్ సంపత్

మేకప్ : నారాయణరావు, మాధవరావు, కృష్ణ, పోతరాజు, తంగప్ప, రాజేశ్వరరావు

స్టిల్సు : మోహన్, జగన్

పబ్లిసిటీ డిజైన్ : కళామందిర్

ప్రెస్ రిలేషన్ : మోహన్ కుమార్

ప్రొడక్షన్ మేనేజరు : ఎస్. వి. రామకృష్ణ

సహాయ దర్శకత్వం : ముత్యాల సుబ్బయ్య

సహకార దర్శకత్వం : మన్నె రాధాకృష్ణ

నిర్వహణ : నల్లరెడ్డి ప్రసాద్

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : గుమ్మడి వెంకట రమణయ్య

నిర్మాతలు : గుమ్మడి వీరయ్య, రామినేని కోటేశ్వరరావు

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : పి. చంద్రశేఖరరెడి బి. ఏ.



గౌరీశంకర్ పిక్చర్స్
తల్లీ కొడుకులు
స్క్రీన్‌ప్లే - దర్శకత్వం
పి. చంద్రశేఖరరెడ్డి బి.ఎ.,
నిర్మాతలు: గుమ్మడి వీరయ్య
రామినేని కోటేశ్వరరావు